కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రధాన రెండు అంశాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 11నుండి 15వరకు ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టాలని జెడి శీలం సూచించారు. పేదరికంతో మగ్గుతున్న పేద ప్రజలకు ప్రస్తుతం పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.5వేల చొప్పున మహిళలకు అందించేందుకు రాహుల్ గాంధీ ఇందిరా అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో అనేకమంది నిరుద్యోగుల స్థితిగతులను వివరించిన దృష్ట్యా చదువు పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా ఉన్న వారికి పెద్దపెద్ద కంపెనీల్లో ఏడాది పాటు అప్రెంటిస్షిప్ నిర్వహించుకునే విధంగా అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వ భరించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మేనిఫెస్టోలో సిద్ధం చేశారని తెలిపారు. ఈ పథకం కూడా నిరుపేద యువతకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి కుటుంబాల భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరగ సుబ్బారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతార్లంక ఏడుకొండలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గౌస్ బెగ్, తాడిపర్తి ప్రసాదు పాల్గొన్నారు.

మసీదు అభివృద్ధికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గుల్లపల్లి గ్రామంలో నూతనంగా పునః నిర్మించిన మక్కా మసీదును ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రేపల్లె ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ రూ.50వేలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి రూ.20వేల విరాళాన్ని ఎంఎల్ఎ సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. మైనారిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మీర్జా అజీముద్దీన్, సంఘ పెద్దలు దివి రాంబా బు, వంగర శ్రీనివాస చక్రవర్తి, ఉప్పాల సాంబశివరావు, మండవ తాతాజీ, ఎంఆర్‌కె మూర్తి పాల్గొన్నారు.



మసీదుకు విరాళం ఇస్తున్న శివప్రసాద్



గంగవరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

115 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరం గ్రామంలో ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో బిపి, షుగర్ రెగ్యులర్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. బోడెంపూడి రాధాకృష్ణమూర్తి, జరుబుల వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 115మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రెండు నెలలకు సరిపడ మందులు అందజేశారు. డాక్టర్ ఎం రమేష్, బోడావుల శ్వేతాశ్రీ, టి దుర్గాప్రసాద్ రోగులను పరీక్షించి సూచనలు, సలహాలు ఇచ్చారు. తిరిగి మే నెల 12న వైద్య శిబిరం జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు వలేటి కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, కె రామకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆర్ వినోద్ బాబు, నాగండ్ల వెంకట్రావు, టి గోవిందరాజులు, వైద్య వేదిక కన్వీనర్ కర్రి బాలచందర్, కరి సృజన పాల్గొన్నారు.



కవయిత్రి ఐవి సుబ్బాయమ్మ దంపతులకు ఘన సన్మానం

పుణ్యభూమి పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

సాహితీ మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ పురస్కార సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఓరుగంటి శ్రీనివాసరావు సభాహ్వానం చేశారు. సన్మాన గ్రహీత పరిచయాన్ని కుందా సుబ్బారావు గావించారు. కవయిత్రి ఐవి సుబ్బాయమ్మ రచించిన 'పుణ్యభూమి ' పుస్తకాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఆవిష్కరించారు. మన దేశం కోసం జీవితాల్ని త్యాగం చేసిన దేశభక్తులన్ని గురించి సరళ సుందరంగా నేటి యువతకు స్ఫూర్తి నిచ్చే విధంగా మంచి కవితలు రాశారని అన్నారు. వీరు రచించిన కావ్యాలపై వారణాసి రఘురామశర్మ, గాడేపల్లి దివాకర దత్తు, ఇలపావులూరి శేషతల్ప శాయి, లక్కరాజు శ్రీనివాసరావు మాట్లాడారు. లక్కరాజు సాంబశివరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎం రాధాకృష్ణమూర్తి, సంకాబాబు, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, చెన్నుపాటి రామాంజనేయులు, మారం కోటేశ్వరరావు, ఎస్‌వి కిషన్‌రావు, అప్పరాజు నాగేశ్వర రావు, లక్కరాజ రాము, రావినూతల సీతాదేవి, శైలజ, కార్యదర్శి కెవి పోలిరెడ్డి, వామరాజు వెంకటేశ్వర్లు, చిన్ని మురళీకృష్ణ, ఓరుగంటి ప్రసాదరావు, లక్కరాజు విశ్వమోహన్, కొండకావూరి కుమార్, మిట్టా కామేశ్వర శర్మ, అంగలకుర్తి ప్రసాదు, నర్రా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎం కొండయ్య

టిడిపితోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - చీరాల

టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని టిడిపి ఇన్చార్జ్ కొండయ్య అన్నారు. వేటపాలెం మండలం ఆణుమల్లిపేట యానాది కాలనీలో ఆయన ఆదివారంపర్యటించారు. వైసిపి ప్రభుత్వంతో ప్రజలందరూ విసిగిపోయారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు వివరించారు. ఆయన వెంట యువనేత గౌరీ అమర్నాథ్, టిడిపి సీనియర్ నాయకులు కౌతవరపు జనార్ధనరావు పాల్గొన్నారు.

ముస్లింలను వేధిస్తున్నారు

ప్రజాశక్తి - అద్దంకి



టిడిపి షేక్ కరిముల్లా

టిడిపి, జనసేన, బీజేపీ పొత్తును స్వాగతిస్తున్నట్లు టిడిపి మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు షేక్ కరిముల్లా తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను అధిగమించి అభివృద్ధి సాధించాలంటే కేంద్ర సహకారం అవసరం కనుకనే చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. మైనారిటీల ప్రయోజనాలను కాపాడడంలో టిడిపి ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని అన్నారు. బీజేపీతో పొత్తు వల్ల ముస్లీంలు టీడీపీకి దూరమవుతారన్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. జగన్‌రెడ్డి సీఎం అయ్యాక తప్పుడు కేసులు, నిర్బంధాలతో ముస్లింలను వేధిస్తున్నారని అన్నారు. రంజాన్‌తోఫా, దుల్హన్ స్కీంలు రద్దు చేశారని తెలిపారు. విదేశీ విద్యకు గండికొట్టారని, ఫీజులు ఎగ్గొట్టారని, లోన్లు లేవని తెలిపారు. స్వయం ఉపాధిని దెబ్బతీశారని తెలిపారు. టిడిపి పెట్టిన మైనార్టీ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారని అన్నారు. ఇమాంలు, మౌజన్‌ల వేతనాలు పెండింగ్ పెట్టారని అన్నారు. షాదీ ఖానాలు, ఖబరస్తాన్లకు నిధులివ్వకుండా పాడుబెట్టారని తెలిపారు. ఐదేళ్ల సైకో జగన్ పాలనలో 10మంది ముస్లింల హత్య, 46మందిపై దాడులు, దౌర్జన్యాలు గర్హనీయమని అన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య, నరసరావుపేటలో ఇబ్రహీం హత్య, పలమనేరులో మిస్బా ఆత్మహత్య, ఎమ్మిగనూరులో హాజీరాపై అత్యాచారం, రాజమండ్రి, సత్తెనపల్లిలో అమానుషాలన్నీ వైసిపి కిరాతకుల అరాచకాలేనని ఆరోపించారు.



మాగుంట చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

ఉచిత మంచినీటి సరఫరా

ప్రజాశక్తి - పుల్లలచెరువు

మండలంలో మంచినీటి సమస్య అధికంగా ఉండడంతో పలు గ్రామాల నాయకులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి తమ గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి సహకారంతో పుల్లల చెరువు మండలంలోని నాయుడుపాలెం, చాపలమడుగు, శతకోడు, పుల్లలచెరువు, కవలకుంట్ల, రాచకొండ, పిడికిటివానిపల్లి, మల్లాపాలెం తదితర గ్రామాల్లో ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రజలు, పేదలు కొంత వరకు తమకు నీటి ఇబ్బందులు తప్పినట్లేనని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే నీళ్ల ట్యాంకర్లను ఫిబ్రవరి 1నుంచి నిలిపివేయడంతో సమస్య తీవ్రంగా మారిందన్నారు. అయితే గ్రామంలో నాయకులు అరకొరగా నీళ్లు తోలుతున్నా అవి ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. కాగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అధిక ట్రిప్పులు నీళ్లు తోలుతుండడంతో నీటి సమస్య పరిష్కారమైందని చెబుతున్నారు.

అవకాశమిస్తే అద్దంకిని గిఫ్ట్‌గా ఇస్తా

ప్రజాశక్తి - మేదరమెట్ల



సిద్ధం సభలో హనిమిరెడ్డి

సిఎం జగన్మోహన్‌రెడ్డి తనకు అద్దంకి నుండి పోటీ చేసే అవకాశం ఇస్తే గెలిచి గిఫ్టుగా ఇస్తానని వైసిపి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. సిద్ధం మహాసభలో ఆయన మాట్లాడారు. సభ విజయవంతం అయిందని అన్నారు. పెద్ద సంఖ్యలో వచ్చిన వాహనాలు, ప్రజలు తిరుగు ప్రయాణంలో ట్రాఫిక్ క్లియర్ అయ్యేందుకు 5గంటలకుపైనే పట్టే పరిస్థితి ఏర్పడింది. సభా స్థలం నుండి మేదరమెట్ల వరకు 7కిలోమీటర్లు ప్రజలు, బస్సులు నిలబడే ఉన్నాయి.

రూ.1.79 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - కారంచేడు

మండంలోని నాముడువారిపాలెం గ్రామంలో గడచిన మూడేళ్లలో రూ.1.79కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు సర్పంచి గుమ్మడి సీతామహాలక్ష్మి చెప్పారు. సర్పంచ్‌గా ఎన్నికైన మూడేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులు, ప్రజలతో సమావేశం ఆదివారం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలపై శిలాఫలకాన్ని ఎంపిపి నీరు కట్టు వాసు బాబు ఆవిష్కరించారు. గడిచిన మూడేళ్లలో గడప గడపకు నిధులు కింద రూ.10లక్షలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఎంపీ నిధులు రూ.38లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.12లక్షలు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఉపాధి హామీ పథకం నిధులు రూ.76 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. పంచాయతీ నిధులు, పలువురు దాతల ద్వారా రూ.28లక్షలు, దేవాదాయ శాఖ నుండి రూ.5లక్షలతో అభివృద్ధి పనులు నాయుడు వారిపాలెంలో నిర్వహించినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.11లక్షలతో అభివృద్ధి పనులు జరిగినట్లుగా తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన ఎంపిపి నీరుకట్టు వాసు బాబుకు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచి సొంత నిధుల నుండి వార్డు సభ్యులకు నూతన వస్త్రాలు బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి రామ్మోహ న్రావు, పంచాయతీ కార్యదర్శి వినయ్ పాల్, మండల ఉపాధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ దండా చౌదరి, కోఆప్షన్స్ సభ్యులు ముల్లానూర్ అహ్మద్, శ్రీకాంత్, యార్లగడ్డ పాపారావు, గోపతోటి బాబురావు, కారుమూడి సుబ్బారెడ్డి, బుల్లబ్బాయి పాల్గొన్నారు.



సభ్యులకు వస్త్రాలు బహిష్కరిస్తున్న సర్పంచి సీతామహాలక్ష్మి

సిద్ధం సభకు రూ.300, బిర్యానీ

◆ చీరాల్లో ఓ కౌన్సిలర్ వాయిస్ మెసేజ్ హల్ చల్ ◆ జాతీయ రహదారిపై కిలోమీటర్ల పొడవునా నిలిచిన వాహనాలు

ప్రజాశక్తి - చీరాల

కొరిశపాడులో జరిగిన సిఎం వైఎస్ జగన్ సిద్ధం సభకు హాజరయ్యే వారికి రూ.300 నగదు, బిర్యానీ, బస్సు ఏర్పాటు చేశామని, మార్గ మధ్యలో మద్యం బాటిల్ కుడా అందుతుందని కౌన్సిలర్ బాలకృష్ణ చెప్పమన్నారంటూ ఓ వాయిస్ మెసేజ్ సోషల్ మీడియాలో పట్టణంలో ఆదివారం హల్చల్ చేసింది. వార్డు ప్రజలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆ వాయిస్ సారాంశం. అయితే ఆ వాయిస్ మెసేజ్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని, తనపై ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేశారని కౌన్సిలర్ బాలకృష్ణ కొట్టిపారేశారు. సిద్ధం సభకు వెళ్లేందుకు ప్రయాణిస్తున్న చీరాల, ఒంగోలు జాతీయ రహదారి వాహనాలతో నిండిపోయింది. సిద్ధం సభకు ప్రధాన రహదారి కావడంతో వాహనాలన్ని అదే రహదారి గుండా వెళ్లడంతో వాహనాల రద్దీ పెరిగింది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు రహదారిపైకి రావటంతో ఒంగోలు - చీరాల రాకపోకలు సాగించే వారు గంటల తరబడి రోడ్డుపై వేచి ఉండాల్సి వచ్చింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ప్రయత్నించిన బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాలు ఎక్కువగా ఉండటంతో నియంత్రించడం ఇబ్బందిగా మారింది. పోలీసుల చొరవతో చివరికి ట్రాఫిక్ సమస్య తీరింది.



చీరాలలో జాతియ రహదారిపై నిలిచిన వాహనాలు

మేత కోసం పశువుల వలసబాట

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ప్రతియేటా సుమారు 25వేల మంది దాకా పేదలు బతుకుదెరువు వెతుక్కుంటూ సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తుంటారు. అయితే ఈ యేటా పేదలతో పాటు పశువులు సైతం మేత కోసం వలసబాట పడుతున్నాయి. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల మండలాల్లో కలిపి 76వేల ఆవులున్నాయి. ఈ ఆవులు ప్రతియేటా జనవరి నుంచి జూన్ వరకు మేపు కోసం నల్లమల అడవిలోనికి వెళుతుంటాయి. అయితే ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో నల్లమల అడవిలోనూ గడ్డి పెరగలేదు. చెట్టు చిగరించలేదు. దీంతో ఆవులకు మేత కరువైంది. గత్యంతరం లేక మేత కోసం ఆవులన్నీ పల్నాడు ప్రాంతానికి వలస వెళ్తున్నాయి. ప్రతిరోజూ వేల సంఖ్యలో నల్లమల అటవీ లోతట్టు గ్రామాల నుంచి ఆవుల మందలు దూర ప్రాంతాలకు వెళ్తున్నాయి. ఈ సంధర్భంగా పుల్లలచెరువు మండలం పెద్దపిఆర్‌సి తాండాకు చెందిన రాంజీ నాయక్ మాట్లాడుతూ ప్రతియేటా ముందస్తు వర్షాలు కురవడంతో నల్లమల అడవిలో మేత దొరికేదన్నారు. ఈ ఏడాది వర్షాలు కురవని కారణంగా మేత లేకపోవడంతో మేత, నీరు దొరికే పల్నాడు పరిసర ప్రాంతాలకు మేత కోసం పుశువులను తోలుకుపోతున్నామని అన్నారు. వర్షాలు కురిసి కాలం కలిసి వస్తే జూన్ నెల 15తర్వాత తిరిగి ఆవులను తోలుకొని వస్తామన్నారు. అప్పటి దాకా పల్నాడు పరిసర ప్రాంతాల్లోనే ఆవులను మేపుకుంటూ జీవనం గడుపుకుంటామని అన్నారు.



మేత కోసం పల్నాడు ప్రాంతానికి వలస వెళ్తున్న ఆవులు

బైకు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరం సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటనపై రేణింగవరం ఎస్ఐ మాట్లాడుతూ ఇద్దరు యువకులు ఎవరో తెలియాల్సి ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరు తెలియాల్సి ఉందని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



క్షతగాత్రులను వైద్యశాలకు తరలిస్తున్న 108 సిబ్బంది



సిలోన్‌కాలనీలో మహిళా దినోత్సవం

మహిళలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - చీరాల

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య అన్నారు. దేశాయిపేట సిలోన్ కాలనీలో మహిళా దినోత్సవం అల్లిరాణి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పక్షోత్సవాలు జరుగుతున్నట్లు తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా మహిళలు పోరాడుతున్నారని అన్నారు. అందులో భాగంగానే హక్కులు సాధించుకున్నారని అన్నారు. అదే స్ఫూర్తితోనే సువర్ణమాల కాలనీ సమస్యలపై పోరాడారని అన్నారు. ఆమె స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మహిళలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. సమావేశంలో కాలనీ నాయకులు శివనాడియన్, సత్తివేలు, కర్ణ, పుష్పరాణి, సెల్వి, ఝూన్సీ రాణి పాల్గొన్నారు.

తిరుణాళ్లలో ఘర్షణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఘర్షణ వాతావరణం జరిగింది. రేపల్లె పరిసర ప్రాంతాలకు ప్రముఖమైన అమర్తలూరు మండలం గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవంలో ప్రభలు, ట్రాక్టర్లు ఊరేగింపు జరిగే విషయంలో జరిగిన ఘర్షణ తీవ్రంగా మారింది. జనసేన కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారని, అదేవిధంగా వైసీపీ కార్యకర్తల ఇళ్లపై జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేశారని ఇరువురు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. గతంలో ప్రశాంతంగా జరిగే తిరునాళ్ల వాతావరణం ఈ సంవత్సరం ఎన్నికలు సమీపిస్తుండడంతో తీవ్ర ఘర్షణ వాతావరణంలో సవాళ్లు ప్రతి సవాళ్లు విసురు కుంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆరేపల్లి పంచాయతీ పరిధిలోని పుట్టవారిపాలెం గ్రామంలో జనసేన, టిడిపి నాయకులు తమ ఇళ్లపై దాడి చేశారని వైసిపి నాయకులపై ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులు శ్రద్ధ చూపకపోతే తీవ్రస్థాయిలో ఘర్షణ వాతావరణం నెలకొనే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయంపై సమాచారం తెలిపేందుకు స్థానిక పోలీసులు సిద్ధం సభకు వెళ్లడంతో అందుబాటులో లేరని చెబుతున్నారు.



బలరాంతో టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

టైలర్స్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో టైలర్స్ అసోసియేషన్ల సమావేశం జరుపుకొనే నిమిత్తం కమ్యూనిటీ హాలుకు ఖాళీ స్థలంను తాజా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి మంజూరు చేయాలని కోరుతూన్నట్లు టైలర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం పేర్కొన్నారు. పట్టణంలో 5వేల కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు. టైలర్స్ యూనియన్ కమిటి వారందరూ కలిసి అసోసియేషన్‌కు సంబంధించిన సమావేశాలు జరుపుకునేందుకు ఎటువంటి సొంత కమ్యూనిటీ హాలు లేదని తెలిపారు. అద్దె భవనాల్లో సమావేశమౌతున్నట్లు తెలిపారు. అద్దెలు భరించడం కష్టంగా మారిందని తెలిపారు. తమ సమస్యలపై బాపట్ల ఎంఎల్ఎ కోన రఘుపతి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

తెలుగు ప్రజల భవిష్యత్తే చంద్రబాబు లక్ష్యం

◆బెంగళూరులో పర్చూరు వాసుల ఆత్మీయ సమావేశం ◆ ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - పర్చూరు, మార్టూరు రూరల్

తెలుగు ప్రజల భవిష్యత్తే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. బెంగళూరులోని ఎస్‌కెజె కళ్యాణ మండపంలో పర్చూరు ప్రజలతో ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసం, అరాచకం, దోపిడీ పాలనలో రాష్ట్రం ధ్వంసమైందని అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలయిక చారిత్రాత్మక మని అన్నారు. రాష్ట్రం ప్రగతి కోసం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో హర్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. వైసిపి నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేయనున్నట్లు చెప్పారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. కులంతో సంబంధం లేకుండా బిసిలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగాయన్నారు. వైసిపి పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయరెడ్డిగా మారిందని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో బిసిలను ఎంత హీనంగా చూశారో వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి మాటల్లోనే విన్నాం అన్నారు. బిసిలకు టిడిపి పుట్టినిల్లు లాంటిదన్నారు. మొన్న జరిగిన జయహో బిసి ద్వారా మరోసారి రుజువైందని పేర్కొన్నారు. ఇంత అరాచక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయని వివరించారు. టిడిపిపై కేంద్రంలోని బిజెపి పెద్దలకు కూడా నమ్మకం కలిగిందని అన్నారు. అందుకే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించిందని అన్నారు. యువ ఓటర్లు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ఓటు వేయాలన్నారు. వైసిపి పతనానికి నూతన ఓటరు ఓటే నాంది పలకాలన్నారు. పరిశ్రమలన్నీ పక్కదారి పట్టాయని అన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం 10ఏళ్ల వెనక్కి పోయిందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలన్న, యువతకు ఉపాధి లభించాలన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

ఏలూరికి ఘన స్వాగతం

బెంగళూరులో టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు నిర్వహించిన ఆత్మీయ సమావేశంకు పర్చూరు వాసులంతా ఏకమై తమ గళాన్ని వినిపించారు. టిడిపికి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తొలుత ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు ఘన స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బెంగళూరు టిడిపి ఫోరం పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మణ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్మి మహేష్, అనిల్, మధు, లక్ష్మీనారాయణ, రాఘవేంద్రరావు, సురేష్, రాజేష్, శివ, శివరాం, తిరుపతయ్య పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

హైదరాబాద్‌లో బాపట్ల ఓటర్ల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - బాపట్ల

భాగ్యనగరంలో ఆంధ్ర ఓటర్లతో బాపట్ల నియోజకవర్గం టిడిపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించినట్లు ఇక్కడి టిడిపి వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ మియాపూర్ విశ్వనాథ్ గార్డెన్స్‌లో హైదరాబాద్‌లో నివసిస్తున్న బాపట్ల వాసులను ఒక వేదికపై చేర్చి నరేంద్ర వర్మ ఆత్మీయంగా పలకరించారు. 15వందల మంది పాల్గొన్న సమావేశంలో నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో వైసిపి అరాచక పాలనకు స్వస్తి చెప్పాలని అన్నారు. బాపట్ల భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపికి ఓటేసి బాపట్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అవినీతి రహిత పాలన చేస్తానని అన్నారు. జనసేన కో ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ బాపట్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని అన్నారు. రాధాకృష్ణం రాజు, బాపట్లకి చెందిన హైదరాబాద్ వాసులు పాల్గొన్నారు.




బాపట్ల వాసులతో హైదరాబాదులో నరేంద్ర వర్మ

టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ

● టిడిపికి చెందిన వ్యక్తి తలపగలు కొట్టిన వైసిపి కార్యకర్తలు ● పోలీసులకు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రామకూరు గ్రామంలో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఏర్పడ్డ చిన్న వివాదం చిలికి చిలికి పెద్ద ఘర్షణకు దారి తీసింది. చివరకు ఒక వ్యక్తి తల పగలగొట్టే వరకు వెళ్లింది. ఆదివారం ఉదయం వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణలో వైసిపి నాయకులు టిడిపికి చెందిన వ్యక్తి తల పగలగొట్టారు. మేదర మెట్ల వద్ద ఆదివారం జరుగుతున్న వైసిపి సిద్ధం సభకు రామకూరు నుండి ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సు లను ఏర్పాటు చేసి గ్రామ సెంటర్లో నిలిపారు. అదే సమ యంలో టిడిపికి చెందిన తలారి ధన చక్రవర్తి ట్రాక్టర్ వేసు కుని అటువైపు వచ్చాడు. అక్కడ వైసిపి సభకు వెళుతున్న బస్సులను చూసి ట్రాక్టర్ పక్కన పెట్టి టేప్ రికార్డర్ ద్వారా టిడిపి పాటలు పెట్టాడు. దీంతో వైసిపి కార్యకర్తలు అక్కడికి చేరి ధనచక్రవర్తితో వాదనకు దిగారు. వాదన కాస్త ఘర్షణకు దారితీసింది. ఘర్షణలో వైసిపి కార్యకర్తలు కర్రలతో ధన చక్ర వర్తిపై దాడి చేశారు. దాడిలో ధన చక్రవర్తి తల పగిలింది. తల నుండి రక్తం ప్రవహం చి చొక్కా, బనియన్ తడిసిపోయింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరి వైసిపి కార్యకర్తలపై వాదనకు దిగారు. తరువాత గ్రామంలో ఉన్న పెద్దలు ఇరువర్గాల వారిని వారించి పక్కకు తీసి పంపారు. అయితే టిడిపి నాయకులు ధన చక్రవర్తిపై దాడి చేసిన వైసిపి నాయకులపై పోలీసు కేసు పెట్టేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. ప్రశాంతమైన గ్రామీణ వాతావరణం గల రామకూరులో ఎన్నికలకు ముందు ఇలాంటి ఘర్షణ జరగటం, ముందు ముందు ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.




డ్రైవర్ తలారి ధన చక్రవర్తి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో 150మంది వైసిపికి చెందిన కార్యకర్తలు టిడిపిలో చేరారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకట సుబ్బయ్య టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆనందబాబు మాట్లాడుతూ తాను ఎన్నికల్లో టిడిపి, జనసేన గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. వైసిపి అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించేందుకు ప్రజలు టిడిపివైపు చూస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై కరుణ శ్రీనివాసరావు, యడ్ల జయసీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు, బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుందర్రావు, గొట్టుముక్కల లెనిన్, జనసేన ఇన్‌ఛార్జి ఊస రజేష్ పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో ఆనందబాబు, ముమ్మనేని



మాట్లాడుతున్న నాయకులు

సావిత్రిబాయిపూలేకి నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్థంతిని ఎపి ఎస్సీ, ఎస్టీ, బిసి అండ్ మైనారిటీస్ ఐక్య వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక చైతన్య బధిరుల పాఠశాల్లో ఆదివారం నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త దగ్గర విద్య నేర్చుకుని తోటి మహిళలకు నేర్పించి వారి జీవితాలను తీర్చిదిద్దారని అన్నారు. తనకు సంతానాన్ని వద్దనుకొని బ్రాహ్మణ అనాధ బిడ్డను దత్తత తీసుకొని డాక్టర్‌గా చేసి తనను కూడా సమాజ సేవకు అంకితం చేసిన మహాసాధ్వి అన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ బాల్య వివాహాలను వ్యతిరేకించారని అన్నారు. కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాధ్యులు తాళ్లూరి బాబురావు, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్యం త్రిమూర్తులు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

టిడిపి లీగల్‌సెల్ రాష్ట్రకార్యదర్శిగా వేణుగోపాలరావు

ప్రజాశక్తి - పర్చూరు

టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పర్చూరు నియోజకవర్గానికి చెందిన అడ్డగడ్డ వేణుగోపాలరావును టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నియమించినట్లు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందజేసినట్లు ఎంఎల్ఎ ఏలూరి ప్రకటించారు. న్యాయవాదిగా పని చేస్తూ టిడిపిలో క్రియాశీలకంగా ఉన్న ఆయనను లీగల్ సెల్ కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. సందర్భంగా ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, సమన్వయంతో పనిచేయాలని కోరారు.



వేణుగోపాలరావు



రథాన్ని లాగుతున్న ప్రజలు

కోలాహలంగా రథోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని అప్పికట్ల గ్రామంలో చరిత్రగల శైవక్షేత్రం గంగా అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన రథోత్సవంలో శివనామ స్మరణతో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో యజ్ఞక స్వామి, బ్రహ్మశ్రీ నండూరు రామలింగేశ్వర శర్మ, నూతలపాటి శేషధరశర్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి నిమ్మగడ్డ రవికుమార్, ఇనగంటి గాంధీ, గుత్తికొండ రాజేష్, బాపట్ల, పొన్నూరు ,గుంటూరు, పెదనందిపాడు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న నేతలు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు జగన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకుల అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు పడుతున్న బాధలు, పెరిగిన ధరలు, భద్రత లేక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి, ఉద్యోగాలు లేక యువత పడుతున్న బాధలు, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, ఇతర వర్గాలపై జగన్‌రెడ్డి, వైసిపి నేతలు సాగిస్తున్న దారుణాలకు గట్టిగా సమాధానం చెప్పేలా అన్ని వర్గాలకు అండగా నిలిచేలా టిడిపి సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రకటించిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సేవల్లో భాగంగా ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం సౌజన్యంతో బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని కావూరు ఆరుంబాక పంచాయతీ ఏమినేని వారిపాలెం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రోడ్లను, పరిసరాలను పరిశుభ్రపర్చారు. వివిధ రకాలైన కలుపు మొక్కలు, వయ్యారి భామ మొక్కలను తీసివేసి శుభ్రపర్చారు. అనంతరం కావూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెత్త మొక్కలు తీసి పరిశుభ్రం చేశారు. పచ్చదనం పరిశుభ్రత, వాటి ప్రాధాన్యత గురించి గ్రామస్తులకు వివరించారు. విద్యార్థి దశలోనే సామాజిక స్పృహ, సేవా దృక్పథం అలవర్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. తోటి వారికి సహాయపడాలనే ఆలోచనలు కలిగించాలని చెప్పారు. సామాజిక బాధ్యత అలవర్చాలని చెప్పారు. సేవా దృక్పథం, బాధ్యత కలిగిన వ్యక్తులుగా అవగాహన కల్పించాలని అన్నారు. సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు వీరప్రసాద్, కృపావతి, కావూరు సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

లాక్రోస్ జాతీయ జట్టు ఎంపిక

శింగరాయకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం లాక్రోస్ రాష్ట్రస్థాయి జూనియర్ అండ్ సీనియర్ క్రీడా పోటీలు ఆదివారం నిర్వహించారు. జిల్లా లాక్రోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు, బాలబాలికలు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు కరణం పున్నయ్య చౌదరి, ఎపి అధ్యక్షుడు మునికష్ణ సురేందర్ రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 29 నుంచి 31 వరకూ ఉత్తరప్రదేశ్ లాక్రో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగ్రోలో నిర్వహించే మొదటి జాతీయ స్థాయి పోటీలు పాల్గొననున్నట్లు లాక్రోస్కోసాధికారి పి. సురేష రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లాక్రోస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు , ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ ఐ.శ్రీనివాస్, ప్రకాశం జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాఠశాల పీడీ కె.జంషీర్, షేక్ మునీర్, చంద్రశేఖర్, వెంకట, ఎ.కిరణ్‌కుమార్ ఫిజికల్ డైరెక్టర్ ల్గొన్నారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లి గ్రామం నుండి ఈటి వైపుకు వెళ్ళు రహదారికి తూర్పు వైపున ఉన్న కరివేపాకు తోటలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు ఎస్ఐ పి సురేష్ తెలిపారు. మృతుడు 35నుండి 40ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండవచ్చని తెలిపారు. మృత దేహం సమీపంలో మద్యం సీసాలు, తిను బండారాలు ఉన్నాయని అన్నారు. సుమారు ఐదు రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చని తెలిపారు. మృతుడు 5.7అడుగుల ఎత్తు కలిగి ఉండి, తెలుపు రంగు నిండు చేతుల చొక్కా, బునుగు రంగు లుంగీ ధరించి, నలుపు రంగులో ఉన్నట్లు తెలిపారు. మెడలో తాయత్తు ఉందని అన్నారు.

వివక్ష అంతమైతేనే సమానత్వం

ఆర్‌జెడి విజయ భాస్కర్

ప్రజాశక్తి- ఒంగోలుకలెక్టరేట్

స్త్రీ, పురుషుల మధ్య హెచ్చుతగ్గులు, తేడాలు అంతమైనప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. అసోసియేషన్ ఆఫ్ ప్రవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్, ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్విస్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రేవతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి విజయభాస్కర్, సింగరాయకొండ పిఎన్‌సిఎ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ శాంతకుమారి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీదేవి, దంత వైద్యులు డాక్టర్ సింగ్, శ్రీ నాగార్జున విద్యాసంస్థల సెక్రటరీ వి. వసంత లక్ష్మి, బిఎ అండ్ కెఆర్ విద్యాసంస్థల సెక్రటరీ బూచి అంజమ్మ, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కె.అనిల కుమారి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.రవి, శ్రీ హర్షిణి విద్యా సంస్థల డీన్ దాడి ఆంజనేయులు, అసోసియేషన్ గౌరవ కార్యదర్శి, ఎబిఎం కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సింగ్ తదితరులు మహిళా సాధికారతపై ప్రసంగించారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన 30 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీవాణి, గాయత్రి, ప్రభావతి, సాల్మన్ నల్లగట్ల, జాన్ సామ్యూల్, ఏ.బ్రహ్మయ్య, సాయి రాజేష్, రిచర్డ్స్, డాక్టర్ నూకతోటి రవికుమార్, క్రిష్టఫర్, మహేశ్వరాచారి, పిఎన్‌సిఎ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, టి. శ్రీనివాస్, మాల్యాద్రి, చిరంజీవి, సురేంద్ర, సన్నిబాబు ,శ్రీనివాస రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌జెడి విజయ భాస్కర్

మహారాజ శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 4/2020

శ్రీ కంఠా సత్యనారాయణమూర్తి మరియు ఇతరులు ... వాదులు

V/s

గూడవల్లి సరోజిని మరియు ఇతరులు...ప్రతివాదులు

To :

D5) బుర్రి వెంకటేశ్వర్లు, తండ్రి పెద్ద రోశయ్య R/o రేగలగడ్డ గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

D6) : బుర్రి నరసింహం, తండ్రి పెద్ద రోశయ్య R/o రేగలగడ్డ గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో 5మరియు 6వ ప్రతి వాదులు అయినా మీకు నోటీసు అమలు జరగని కారణంచే శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ద్వారా నోటీసు చేయుటకు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున పై దావాలో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నాయెడల తేదీ: 14-03-2024దిన ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు కానీ మీ తరపు అడ్వకేట్ ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబర్ దావాను మీపరోక్షమున విచారించి తీర్మానించ బడును.

వాయిదా తేది : 14-03-2024

దరిశి

తేదీ :10-03-2024

// కోర్ట్ వారి ఉత్తర్వులతో //

ఇట్లు

మునగా వెంకట సాయికుమార్

B.A.,B.L.,

వాదుల తరపు అడ్వకేట్

దరిశి, ప్రకాశం జిల్లా.

సెల్ : 7013130889

దిగుబడి తగ్గి.. ధరలు లేక..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఢిల్లీకి బత్తాయి కాయల ఎగుమతి అవుతున్నాయి. ఫలితంగా ఇక్కడ ధర తగ్గింది. ప్రతి ఏడాది ఇదే సమయంలో టన్ను రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు ధరలు పలుకుతుంది.

తెగుళ్లతో ఇబ్బందులు

ఇటీవల కాలంలో బత్తాయి తోటలకు తెగుళ్ల అధికమయ్యాయి. వాటి నివారణకు క్రిమిసంహారక మందులు అధికంగా కొట్టాల్సివస్తుందని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా పులుసు పురుగు, బంక, వేరుకుళ్లు వంటి తెగుళ్ల కారణంగా చెట్లు నిలువునా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు పెట్టుబడుల రూపంలో రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ ఖర్చవుతోందని చెబుతున్నారు. ఎకరాకు మూడు టన్నుల దిగుబడి కూడా కనిపించడం లేదని వాపోతున్నారు.



లారీకి బత్తాయిలు లోడ్ చేస్తున్న కూలీలు

పెరిగిన పెట్టుబడి

గంజి కోటిరెడ్డి, రైతు గంజివారిపల్లి



బత్తాయి తోటల సాగుకు పెట్టుబడి పెరిగింది. ముఖ్యంగా ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు అధికమైంది. ఈ కారణంగా టన్ను బత్తాయి కాయలు రూ.40 వేల నుంచి రూ.50 వేలు ఉంటేనే గిట్టుబాటయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలి.

టన్నుకు రూ.50 వేలు ఇవ్వాలి

గంపల సుధాకర్, రైతు, యర్రగొండపాలెం



బత్తాయిలు టన్నుకు రూ.50 వేలు పలికితే రైతులకు గిట్టుబాటు అవుతుంది. పంట సాగుకు వ్యయం పెరిగింది. ఈ పాంత్రంలోఈ ప్రాంతంలో పండిన బత్తాయి కాయలను యర్రగొండపాలెంలోని వ్యవసాయ మార్కెట్‌లో అమ్ముకునే సౌకర్యం కల్పించాలి. బత్తాయి కాయలను నిల్వ ఉంచుకునేందుకు గోదాములు నిర్మించాలి. రైతులకు ధరలు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

DISPUTE NO. 163/2022

Between:

M/s. Capital Chit India Pvt Ltd Kurnool .... DISPUTANT

V/s

N. Omkar Reddy and Others ..... OPPONENTS

NOTICE TO OPPONENTS 1 TO 4

(1) Naru Omkar Reddy S/o N. Krishna Reddy, aged about 47 years, Hindu, resident of. H.no: 1024-B2, Nehru Nagar, Cumbum, Prakasham city and district.

(2) Kanumarla Sahadeva Reddy S/o K. Pitchi Reddy, aged about 37 years, Hindu, resident of H.No:- 9-37, Nagulavaram(vi), Ardhveedu(Md), Prakasham city and district.

(3) Mallela Srinivasa Reddy s/o M. Chinnapu Reddy, aged about 37 years, Hindu, resident of H.no: 10-28c2, Kandulapuram main road, hazarath nagar, Kandulapuram, Prakasham city and district.

(4) Naru Madhava Reddy s/o N. Krishna Reddy, aged about 41 years, Hindu, resident of H.no: 10-24B-2, Nehru Nagar, Cumbum, Prakasham city and district.

పై దావ నందు DISPUTANT కంపెనీ వారు వారికి రావాల్సిన బాకీ మొతం రూ.8,97,400/- అసలు మరియూ ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీ పైనా దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు OPPONENTS అయిన మీరు తేది.16-03-2024వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరుపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకోగలరు. లేనిచో మీకు ఏలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తిర్మనించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ : 16-03-2024

BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR: KURNOOL.

స్పందన రద్దు : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC 257/2018

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి

మరియు: -

ముద్దాయి :- మల్లారపు యేసురత్నం

టు,

మల్లారపు యేసురత్నం, తండ్రి దేవయ్య, కల్లూరు గ్రామం, కురుచేడు మండలం మురియు పి.ఎస్. లిమిట్స్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 257/18 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ రాజాం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
CC.243/2018

ఫిర్యాది:-యం/ఎస్ ఇ.ఐ.డి ప్యారీ ఇండియా లిమిటెడ్, సంకిలి

మరియు: -

ముద్దాయి :- బొల్లిపోగు జోబాబు

టు,

బొల్లిపోగు జోబాబు, తండ్రి యెలమండ, కల్లూరు గ్రామం, కురుచేడు మండలం మరియు పి.ఎస్., లిమిట్స్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు. సీసీ. నెం. 243/18 ఎన్.ఐ యాక్ట్ కేసులో మీపై కోర్టు వారు N.B.W జారీ చేసియున్నారు. కానీ మీరు కోర్టు వారు పంపించిన N.B.W లో తప్పించుకొని పోలీసు వారికి దొరకకుండా తిరుగుచున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కేసు తే. 15.04.2024 దికు వాయిదా వేయబడినదని తెలియజేయుచున్నాము. కావున **తే. 15.04.2024 దిన** గానీ ముందుగా గానీ **ఉదయం 10-30 గం॥ల**కు మీరు కోర్టు యందు హాజరు అయి మీ యొక్క వాదనను కోర్టు వారికి వినిపించవలసిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. లేని యెడల మీపై పరోక్షంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది. పై విషయం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రాజాం వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ఇవ్వడం జరిగినది.

సిహెచ్.శంకరరావు, అడ్వకేట్,
సెల్:9491322344, రాజాం

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని ఎం. నిడమలూరు గ్రామానికి చెందిన 21 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి గ్రామ నాయకులు కాకుమని సుబ్బారావు, పిడుగురాళ్ల సురేష్ బాబు ఆధ్వర్యంలో వారు టిడిపిలో చేరారు. వారికి కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలక్ష చేరిన వారిలో బోడపాటి అంజిబాబు, దేవరపల్లి డేవిడ్, కంకిపాటి హరీష్, చాట్రగడ్డ ప్రభాకర్, కంకిపాటి రాజేష్, చుండి రాజు, పిడుగురాళ్ల కిరణ్, గడ్డం లక్ష్మీనరసింహం, కోండ్రు బాలకష్ణ, పాలేటి లక్ష్మీనారాయణ, చేగొండి యశ్వంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య



పరీక్షా కేంద్రం వద్ద ఉన్న విద్యార్థులు

ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలోని ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు 351 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఎంఇఒ బి. శివన్నారాయణ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఫ్రెండ్స్‌వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పరీక్షకు హాజరైన విద్యార్థులకు శీతల పానీయాలు పంపిణీ చేశారు.

హక్కులను హరించి వేస్తున్న పాలకులు

సిఐటియు జిల్లా నాయకురాలు ఎన్.ధనలక్ష్మి

ప్రజాశక్తి-చీమకుర్తి

మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పాలకులు హరించి వేస్తున్నారని సిఐటియు జిల్లా నాయకురాలు ఎన్.ధనలక్ష్మి తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి బి.మాధవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రామిక మహిళలకు కనీస వేతనం ఇవ్వకుండా గౌరవవేతనంతో వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. నిరంతరం పోరాటాలు చేసి వేతనాలు పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలపై హింస పెరిగి పోతుందన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చినా వారికి రక్షణ లేదని విమర్శించారు. గృహహింస నిరోధక చట్టం 2005, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం 2013 ఉన్నా ,ఆచరణలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, అంగనవాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు విజయ, మాధవి,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రమాదేవి, శ్రామిక మహిళలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధనలక్ష్మి

చల్లా శ్రీనివాస్‌కు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లా శ్రీనివాస్ యుటిఎఫ్‌కు అందించిన సేవలు అభినందనీయమని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన చల్లాశ్రీనివాస్‌ను యుటిఎఫ్ నాయకులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి అభినందించారు. ఈ సంధర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు , జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.రవి మాట్లాడుతూ చల్లా శ్రీనివాస్ యుటిఎఫ్ సభ్యునిగా, జిల్లా కార్యదర్శిగా పలు బాధ్యతలు నిర్వహించి సంఘం ఉన్నతికి కృషి చేశారన్నారు. అనంతరం ఓట్ ఫర్ ఒపిఎస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.అక్బర్, చలువాది శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు హరిబాబు, నరసింహారావు, రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.



చల్లా శ్రీనివాస్‌ను అభినందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

వైసిపిని తుదముట్టించాలి

టిడిపి జిల్లా అధ్యక్షుడు బాలాజీ

ప్రజాశక్తి -ఒ ంగోలు కలెక్టరేట్

వైసిపి నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు టిడిపి జనసేన, బిజెపి కలిసి పోటీ చేస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజి తెలిపారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారని దుయ్యబట్టారు. కులంతో సంబంధం లేకుండా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలపై దాడులు జగన్ ప్రభుత్వంలో జరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదన్నారు.మంగళగిరిలో నిర్వహించిన జయహో బీసీ సభ ద్వారా మరోసారి రుజువైందని స్పష్టం చేశారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

- డిగ్రీ పీజీ కోర్సులపై విద్యార్థుల్లో ఆసక్తి

- జిల్లా ఉర్దూ రేంజ్ అధికారి నజ్మా ఖాతూన్

ప్రజాశక్తి- బాపట్ల





భారతీయ భాషల్లో శ్రావ్యత పలుకుబడిలో స్పష్టతకు ఉర్దూ భాషకు ఓ ప్రత్యేకత ఉంది. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎందరో సాహితీవేత్తలు. రాజకీయ అగ్ర నాయకులు వివిధ రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన అనేకమంది ఉర్దూ భాషలోనే ఉన్నత విద్యనభ్యసించిన దాఖలాలు ఉన్నాయి. ఉర్దూ భాషలో డిగ్రీ పీజీ చేసేందుకు నేటి తరం యువత అత్యంత ఆసక్తి చూపుతుందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉర్దూ రేంజ్ జిల్లా అధికారి నజ్మా ఖాతూన్ తెలిపారు. బాపట్ల జిల్లాలో ఉర్దూ భాషాభివద్ధికి ప్రభుత్వం చేపడుతున్న అనేక అంశాల గురించి ఆమె ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆమె మాటల్లోనే...

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకే 1949 లోనే ఉర్దూ విద్యాభివద్ధికి బాపట్లలో బీజం పడింది. అప్పటి నుంచి బాపట్లలో ఉర్దూ రేంజ్ కార్యాలయం ఏర్పాటు చేసి డివిజన్ స్థాయి ఉర్దూ విద్యాధికారిని ఇక్కడ ప్రభుత్వం నియమించింది. ఉర్దూ రేంజ్ డివిజన్ స్థాయిలో ఉన్న దీని పరిధి బాపట్ల జిల్లా ఏర్పడ్డాక జిల్లా స్థాయికి చేరింది. జిల్లాలో 25 మండలాల్లోని ఉర్దూ పాఠశాలలు బాపట్ల ఉర్దూ రేంజ్ పరిధిలోకి వచ్చాయి. జిల్లాలో 91 పాఠశాలల్లో 8వ తరగతి వరకూ ఉర్దూ విద్యా బోధన జరుగుతోంది. నిజాంపట్నం, రేపల్లె, బాపట్ల, చందోలు, మట్లపూడి ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ ఒక సబ్జెక్టుగా విద్యాబోధన జరుగుతుంది. ప్రాంతీయ భాషల్లో ప్రత్యేకత సంతరించుకున్న ఉర్దూ భాష అభివద్ధికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పథకం ద్వారా ఉర్దూ పాఠశాలలను అభివద్ధి చేస్తోంది.

మాతభాషతోపాటు ఆంగ్లం, ఉర్దూ భాషలకు ఉన్న ప్రాధాన్యత దష్ట్యా అధిక శాతం విద్యార్థులు ఉర్దూలో డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అదిగాక ఉర్దూ ఉపాధ్యాయ వత్తిపై అనేకమంది అభ్యర్థులు మక్కువ చూపుతున్నారు. ఉర్దూలో బిఇడి చేసేందుకు ముందుకొస్తున్నారు. ఉర్దూలో బిఇడి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆంధ్ర ముస్లిం కళాశాల గుంటూరు ఉర్దూ డిగ్రీ పీజీ కోర్సులకు విద్యనందిస్తోంది. అదేవిధంగా దూరవిద్య ద్వారా పీజీ చేసేందుకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం, మౌలానా ఆజాద్ నేషనల్ విశ్వవిద్యాలయం, ఉర్దూ పీజీ కోర్సులను ఆఫర్ చేస్తోంది. ఇక ఉర్దూలో డిప్లొమా ఎడ్యుకేషన్ కోర్సులు పల్నాడు జిల్లా బోయపాలెం డైట్ కళాశాలలో ఉన్నాయి. అదేవిధంగా బాపట్ల జిల్లాలోని కనకాల ,రేపల్లె యాజమాన్యం నిర్వహణలో ఉన్న ఉర్దూ కళాశాల్లో బిఇడి విద్యను బోధిస్తున్నాయి. జిల్లాలో పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థికి తెలుగు ఆంగ్లం తో పాటు అదనపు భాషగా ఉర్దూ చదవడం రాయడం నేర్చుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ విద్యాభివద్ధికి కృషి చేస్తుంది.

మహిళా సమానత్వం కోసం ఉద్యమించాలి

బెతూన్ నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ ఉదయని

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికీ సమానత్వాన్ని పొందలేకపోతున్నారని సమైక్య ఉద్యమాలతోనే సమానత్వాన్ని సాధించుకోగలరని బెతూన్ నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయని తెలిపారు. ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఐద్వా, యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. తొలుత బాలికలు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రజానాట్య మండలి కళాకారులు సుజాత, యశోదర పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా నాయకురాలు బి. రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉదయని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన నేటికీ మహిళలు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, అంతరిక్షంలోకి కూడా మహిళలు పయనిస్తున్న స్థితిలో మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు పెరగటం విచారకరమన్నారు. ప్రభుత్వాలు ఎన్నికలప్పుడు తప్ప, మిగిలిన సమయాలలో స్త్రీ పురుష సమానత కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాన పార్టీలు పట్టించుకోలేదని ఫలితంగా నేటికీ అది అమలులోకి రాలేదన్నారు రాబోయే ఎన్నికలను దష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మహిళల ఓట్లు పొందేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసినట్లు ప్రకటించిందని. ఇది ఎన్నికల జిమ్మిక్కు అని ఆమె తెలిపారు. నిజంగా మహిళా రిజర్వేషన్, సమానత్వం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2024 నుండి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఆమె కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.వీరాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచే దేశంలో మహిళా ఉద్యమాలు సాగాయన్నారు. సనాతన సాంప్రదాయాలను ప్రతిఘటిస్తూ సాగిన ఆ ఉద్యమాలే మహిళలకు కొన్ని హక్కులు, చట్టాలు సాధించి పెట్టాయన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కొందరు ఒక వేడుకల జరుపుతున్నారన్నారు. మహిళలకు కూడా ఒక దినోత్సవం మని పాలకవర్గాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్థాయిని దిగజారుస్తున్నారన్నారు. అనేక ఉద్యమాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా వేదిక ఏర్పడిందన్నారు. సభలో యు.కళ్యాణి, యుటిఎఫ్ నాయకురాలు ఝాన్సీ, ఐద్వా నాయకురాలు ఆళ్ల సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఉదయని